ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.12.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండ , ప్రముఖ వ్యాపార సంస్థపై లంచం ఆరోపణలతో సహా వివిధ సమస్యలపై ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడంతో పార్లమెంట్ ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.
2. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద ఇప్పటి వరకు 94 లక్షల మంది అభ్యర్థులు శిక్షణ పొందారని కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు.
3. మహారాష్ట్రలో ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకునే బీజేపీ శాసనసభా పక్ష సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ , గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీలను పార్టీ - కేంద్ర పరిశీలకులుగా నియమించింది.
4. పుదుచ్చేరిలో ఫెంగల్ తుఫాను కారణంగా సంభవించిన భారీ వర్షాల వల్ల నలుగురు వ్యక్తులు మరణించారు. ఇద్దరు కనిపించకుండా పోయారు.

## EVE PAR-ADJOURN

ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండ , ప్రముఖ వ్యాపార సంస్థపై లంచం ఆరోపణలతో సహా వివిధ సమస్యలపై ప్రతిపక్షాలు గందరగోళం సష్టించడంతో పార్లమెంటు ఉభయ సభలు ఈరోజు వరుసగా ఐదవ రోజు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకుండా రేపటికి వాయిదా పడ్డాయి. లోక్‌సభలో, మధ్యాహ్నం 12 గంటలకు మొదటి వాయిదా తర్వాత సభ తిరిగి సమావేశమైనప్పుడు , కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డిఎంకె, ఇతర సభ్యులు మళ్లీ నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లడంతో సభ గందరగోళంగా మారింది. గందరగోళం మధ్య

కేంద్ర నౌకాయాన మంత్రి, సర్బానంద సోనోవాల్ కోస్టల్ షిప్పింగ్ బిల్లు 2024ను ప్రవేశపెట్టారు. వివిధ సమస్యలపై ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీసులను ప్రిసైడింగ్ అధికారి తిరస్కరించారు. సభ సజావుగా సాగేందుకు సహకరించారని విజ్ఞప్తి చేసినప్పటికీ సభ్యులు పట్టించుకోకపోవడంతో సభను వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా మధ్యాహ్నం 12 గంటలకు మొదటి వాయిదా అనంతరం సభ తిరిగి సమావేశం కాగానే విపక్ష సభ్యులు తమ నిరసనను కొనసాగించారు. కాంగ్రెస్ , సమాజ్‌వాదీ, ఆప్, డీఎంకే తదితర పార్టీలకు చెందిన కొందరు సభ్యులు నినాదాలు చేశారు. గందరగోళం మధ్య చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టేందుకు ప్రయత్నించారు. అయినప్పటికి సభ్యులు సహకరించకపోవడంతో సభను రేపటికి వాయిదా వేశారు. ఉదయం, సభ సమావేశమైనప్పుడు, ఒక ప్రముఖ వ్యాపార సంస్థపై లంచం ఆరోపణలు , సంభాల్‌లో హింస , మణిపూర్, ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన వాయిదా నోటీసులను ధన్‌ఖర్ తిరస్కరించారు. కాంగ్రెస్ , డీఎంకే, సమాజ్ వాదీ, వామపక్షాలు, ఆప్ తదితర పార్టీల సభ్యులు సభలో గందరగోళం సృష్టించారు. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్ సభలో అంతరాయాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న సభ్యులు చేస్తున్నది ప్రజలను పూర్తిగా అవమానించడమేనని అన్నారు. అయినప్పటికి గందరగోళం సద్దు మనగకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

**NSD**

**PARL-OM BIRLA:**

ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గందరగోళాన్ని ముగించే ప్రయత్నంలో భాగంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈరోజు మధ్యాహ్నం పార్లమెంట్ హౌస్‌లో వివిధ రాజకీయ పార్టీల సభాపక్ష నాయకులతో సమావేశమయ్యారు. సభ సజావుగా జరిగేలా చూడాలని ఈ సమావేశంలో బిర్లా సభ్యులందరినీ అభ్యర్థించ గా, లోక్‌సభ సజావుగా సాగేందుకు నేతలందరూ అంగీకరించారు. కాంగ్రెస్‌కు చెందిన గౌరవ్ గొగోయ్ , టిఎంసికి చెందిన కళ్యాణ్ బెనర్జీ , టిడిపికి చెందిన లావు శ్రీకృష్ణ దేవరాయలు , డిఎంకె సభ్యుడు టిఆర్ బాలు ,

ఎన్‌సిపికి చెందిన సుప్రియా సూలే , ఎస్‌పి నేత ధర్మేంద్ర యాదవ్ , తదితరులు సమావేశానికి హాజరయ్యారు. అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ.. రాజ్యాంగంపై ఈ నెల 13, 14 తేదీల్లో లోక్‌సభలో ప్రత్యేక చర్చ, రాజ్యసభలో 16, 17 తేదీలలో చర్చ జరుగుతుందని తెలిపారు.

**NSD**

## LS PMKVY

ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన PMKVY కింద 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి దాదాపు 94 లక్షల మంది అభ్యర్థులు శిక్షణ పొందారని కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. లోక్‌సభలో లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో మంత్రి - ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 15 లక్షల మంది అభ్యర్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. మరో ప్రత్యుత్తరంలో , ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ స్కీమ్‌లో 3 లక్షల కు పైగా అభ్యర్థులు నమోదు చేసుకున్నారని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పైలట్ ప్రాజెక్ట్ పథకం 1 లక్ష 25 వేల ఇంటర్న్ షిప్ అవకాశాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

## PM VISIT- CHANDIGARH

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు చండీగఢ్‌ను సందర్శించి భారతదేశ నేర న్యాయ వ్యవస్థను సవరించడానికి రూపొందించి, అమలు చేసిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల పురోగతిని సమీక్షిస్తారు. ఈ సందర్భంగా, కొత్త చట్టాలను ప్రవేశపెట్టిన తర్వాత చట్టం అమలు , న్యాయ విధానాలు, సాక్ష్యాధారాల నిర్వహణ పై పోలీసులు ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సెక్టార్ 12లోని పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజ్ క్యాంపస్‌లో ఎనిమిది స్టేజ్ ప్రదర్శనలు ఉంటాయి, వాటిలో ఒకటి హత్య దర్యాప్తును వివరిస్తుంది. కాగా, ఈ సమావేశంలో పాల్గొనడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు చండీగఢ్ వస్తున్నారు.

**NSD**

## WORLD MARITIME CONFERENCE

వరల్డ్ మారిటైమ్ సదస్సు 2024 ఈనెల 4 నుండి 6 వరకు చెన్నైలో జరుగు తుంది. షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ గౌరవ అతిథిగా హాజరవుతారు. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన వక్తలు ప్రపంచ సముద్ర విషయాల భవిష్యత్తు గురించి చర్చిస్తారు. అమెరికా, యూకే, జర్మనీ, స్పెయిన్, ఆసియా పసిఫిక్ దేశాలు చర్చల్లో పాల్గొంటాయి. ఈ సమావేశం 15 సంవత్సరాల తర్వాత భారతదేశంలో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు ప్రపంచం నలుమూలల నుంచి 300 మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారు.

**NSD**

## REV BJP – MAHARASHTRA

మహారాష్ట్రలో ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకునే బీజేపీ శాసనసభా పక్ష సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీలను పార్టీ - కేంద్ర పరిశీలకులుగా నియమించింది. బీజేపీ శాసనసభా పక్ష నేత ఎన్నికను పరిశీలకులు పర్యవేక్షిస్తారు. వీరి నియామకానికి బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఆమోదం తెలిపింది.

మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారోత్సవం ఈనెల 5వ తేదిన జరు గుతుంది. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. 288 స్థానాలున్న అసెంబ్లీలో 132 సీట్లతో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించగా, ఏక్ నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి.

**NSD**

## EVE- CYCLONE FENGAL

పుదుచ్చేరిలో ఫెంగల్ తుఫాను కారణంగా సంభవించిన భారీ వర్షాల వల్ల నలుగురు వ్యక్తులు మరణించారు. మరో ఇద్దరు కనిపించకుండా పోయారని పుదుచ్చేరి ప్రభుత్వం తెలిపింది. మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి ఎన్. రంగసామి మృతుల ఒక్కొక్కరికి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. వర్షాల వల్ల కష్ట నష్టాలను ఎదుర్కొంటున్న ప్రతి రేషన్ కార్డుదారునికి 5 వేల రూపాయల సహాయం ప్రకటించారు. కుండపోత వర్షాల కారణంగా పుదుచ్చేరి, కారైకాల్, యానాంలో 10 వేల

హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. నష్టపోయిన రైతులకు హెక్టారుకు 30 వేల రూపాయల పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుంది. వర్షాల వల్ల దెబ్బతిన్న వాహనాలకు ప్రభుత్వం బీమా కంపెనీలతో నష్ట పరిహారం అందేలా చూస్తుంది . ఇదిలావుండగా , భవిష్యత్తులో సంభవించే వరదల నుండి ఈ ప్రాంతాలను రక్షించడానికి నదీతీరాల వెంబడి రక్షణ వలయాలు నిర్మించడానికి ప్రజా పన్నుల విభాగంతో చర్చలు జరుగుతున్నాయి.

**NSD**

**ACCIDENT RR:**

తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా , చేవెళ్ల మండలం , ఆలూర్ స్టేజ్ వద్ద కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులపైకి ఒక లారీ దూసుకెళ్లిన ఘటనలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరో ఏడుగురు గాయాల పాయ్యారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రెండు రోజుల వ్యవధిలో ఈ రహదారిలో రోడ్డు ప్రమాద ఘటనలో ఐదుగురు మరణించడం విషాదకరం.

PTC/RR

**PKM EPP 02.12.2024**
**EVE PAR-ADJOURN**

Both the Houses of Parliament could not transact any substantive business on the fifth consecutive day today following opposition's continued ruckus over various issues including alleged bribery charges against a prominent business group and violence in Sambhal, Uttar Pradesh. The Lok Sabha and the Rajya Sabha have been adjourned for the day.

In the Lok Sabha, when the House reassembled after first adjournment at 12 noon, the scene was no different as members from Congress, Samajwadi Party, DMK and others again trooped into the well raising slogans. Amid uproar, Union Minister for Shipping, Sarbananda Sonowal introduced the Coastal Shipping Bill 2024. The Presiding Officer